క్లుప్తంగా

ఎయిర్‌పోర్టు సీఐ బాధ్యతల స్వీకరణ



సీఐ చక్రధరరావును అభినందిస్తున్న పూర్వ సీఐ ప్రసాదరావు, సిబ్బంది

గోపాలపట్నం : ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ సీఐగా వాడవలస చక్రధరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు బదిలీ అయిన సీఐ బీఎండీ ప్రసాదరావు బాధ్యతలు అప్పగించారు. చక్రధరరావు గతంలో ఈస్ట్ క్రైమ్ సీఐగా పని చేశారు. 2009 బ్యాచ్‌లో ఎస్ఐగా విధుల్లో చేరారు. విశాఖ రూరల్ (ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా) పరిధిలో ఎక్కువ కాలం పని చేశారు.

ఉత్సాహంగా విండ్ బాల్ క్రికెట్ పోటీలు



పోటీలను ప్రారంభిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం : జీవీఎంసీ 61వ వార్డు ఇండ్రస్టియల్ కాలనీ మైదానంలో క్రికెట్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో విండ్ బాల్ క్రికెట్ పోటీలు శుక్రవారం జరిగాయి. వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని పోటీలను ప్రారంభించారు. స్థానిక యువత ఇలాంటి చక్కటి కార్యక్రమాలు నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. క్రీడాకారులకు అవసరమైన సాయం అందిస్తానన్నారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ, వార్డు పార్టీ అధ్యక్షుడు జీవీఎస్ఎన్ రాజు (కేబుల్ వాసు), దాడి సత్యనారాయణ, కొల్లి నూకరెడ్డి, మళ్ల ధనలత తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఆర్‌వీ పురం పాఠశాలకు కుక్కర్ వితరణ



హెచ్ఎం నూకరత్నంకు కుక్కర్ అందిస్తున్న వెంకటరమణ కుటుంబ సభ్యులు

గోపాలపట్నం : ఆర్ఆర్‌వీ పురం ప్రాథమిక పాఠశాలకు ఆ గ్రామానికి చెందిన గొంతిన వెంకటరమణ కుటుంబ సభ్యులు రైస్ కుక్కర్ అందించారు. శుక్రవారం ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వాటర్ బాటిళ్లు అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ తండ్రి ఆశయాల మేరకు ఈ సాయం అందించామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నూకరత్నం, ఉపాధ్యాయులు వసంత లక్ష్మి, ప్రమీల, బృందావతి తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య నివారణకు ప్రత్యేక చర్యలు

ఆనందపురం : గ్రామాల్లో పర్యావరణ కాలుష్య నివారణకు స్వచ్ఛ భారత్ అభియాన్ లక్ష్యాలకు అనుగుణంగా ప్రత్యేక చర్యలు చేపట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నామని స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్పొరేషన్ సలహాదారు, ఐవోసీ కంపెనీ ఆంధ్రా, తెలంగాణ ప్రాంతాల ఈడీ సి.శ్రీనివాసన్ తెలిపారు. మండలంలోని ముకుందపురం, గొట్టిపల్లి పంచాయతీల్లో ఆయన శుక్రవారం పర్యటించి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐవోసీ కంపెనీ సామాజిక పర్యావరణ పరిరక్షణ బాధ్యతలో భాగంగా గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థ పదార్థాల సేకరణ, వాటి విభజన, ప్రాసెసింగ్, రీ సైక్లింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. సర్పంచ్‌లు కలిమి గంగరాజు, గంటా జగదీశ్వర రావు పాల్గొన్నారు.

మురిసిన మువ్వన్నెల పతాకం



జీవీఎంసీ 60వ వార్డు గుల్లలపాలెంలో వేడుకల్లో ఆడారి ఆనందకుమార్, పి.వి.సురేష్



విశాఖ విమానాశ్రయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ రాజారెడ్డి



ఎన్ఎస్టీఎల్‌లో జాతీయ జెండాకి వందనం చేస్తున్న డైరెక్టర్ అబ్రహం వర్గీస్

గోపాలపట్నం: గణతంత్ర వేడుకలు ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రవాణా శాఖ కార్యాలయంలో ఉప రవాణా కమిషనర్ రాజారత్నం జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్టీవో ఆర్‌సీహెచ్ శ్రీనివాసరావు, మోటారు వాహన తనిఖీదారులు, సహాయ మోటార్ వాహన తనిఖీదారులు పాల్గొన్నారు.

- విశాఖ విమానాశ్రయంలో ఎయిర్‌పోర్టు డైరెక్టర్ రాజారెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం సీఐఎస్ఎఫ్ జవాన్ల పరేడ్‌ను తిలకించారు. పలువురు ఉద్యోగులకు ప్రతిభా పురస్కారాలు అందించారు.
- ఎన్ఎస్టీఎల్‌లో డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి అడుగున పనిచేసేలా ఆయుధాలు అభివృద్ధి చేయడంలో ఎన్ఎస్టీఎల్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. భారత నౌకాదళాన్ని స్వావలంబన దిశగా మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్, శాస్త్రవేత్తలు, అధికారులు నేవీ అధికారులు పాల్గొన్నారు.
- నరవ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. విశ్రాంత ఎస్పీ అచ్యుతరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. కళాశాల చైర్మన్ జి.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ శ్రీధర్ పట్నాయక్ పాల్గొన్నారు.



జాతీయ జెండాకు వందనం చేస్తున్న విశ్రాంత ఎస్పీ అచ్యుతరావు, తదితరులు



డీసీసీబీ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న గురువులు

కంచరపాలెం : జీవీఎంసీ 56వ వార్డు కంచరపాలెం రామ్మూర్తిపంతులుపేట ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ రాజశేఖర్ జెండా ఎగురవేశారు. 1985 సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించారు.

- జీవీఎంసీ 57వ వార్డు 104 ఏరియా ఇండస్ట్రియల్ ఎస్టేట్ కేంద్రీయ విద్యాలయం - 2 పాఠశాలలో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ శ్రీనివాసులు జాతీయ జెండా ఎగురవేశారు. ఆటల పోటీల్లో ప్రతిభ కనబర్చిన విజేతలకు బహుమతులు అందజేశారు.

మల్కాపురం : గణతంత్ర వేడుకలు ఇండ్రస్ట్రియల్ ఏరియాలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హెచ్‌పీసీఎల్ (విశాఖ రిఫైనరీ) రావరణలో సంస్థ ఈడీ రతన్‌రాజ్ జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం సంస్థలో 35 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన వారిని సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.వి.బి.రావు, ఆర్.రామకృష్ణ పాల్గొన్నారు.

- కోరమాండల్ ఇంటర్నేషనల్ (ఫర్టిలైజర్స్) సంస్థ ఆవరణలో వైస్ ప్రెసిడెంట్ ఎం.జ్ఞానసుందరం జాతీయ జెండా ఎగువవేశారు. సంస్థ డీజీఎం (హెచ్ఆర్) శ్రీనివాస్‌రావు, సీఎస్‌వో నారాయణపాత్రుడు పాల్గొన్నారు.



హెచ్‌పీసీఎల్ ఆవరణలో గౌరవ వందనం స్వీకరిస్తున్న ఈడీ రతన్‌రాజ్



కోరమాండల్ ఆవరణలో గౌరవ వందనం స్వీకరిస్తున్న వైస్ ప్రెసిడెంట్ జ్ఞానసుందరం

మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి

విశాఖ విద్య: మహనీయుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కోలా గురువులు కోరారు. మర్రిపాలెంలోని డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రైతులు సర్వతోముఖాభివృద్ధి చెందాలనే కృతనిశ్చయంతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుండటం గొప్ప విషయమన్నారు. మహనీయుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

వంద అడుగుల జెండా ప్రదర్శన..

మల్కాపురం : జీవీఎంసీ 61వ వార్డు ఆర్‌కేపురం సేవా మార్గం వద్ద స్థానిక యువత వంద అడుగుల పొడవు గల జాతీయ జెండాను ప్రదర్శించారు. ఈ మార్గాన రాకపోకలు సాగించే ప్రతి ఒక్కరు ఈ జెండాకు వందనం చేశారు. స్థానిక యువత ప్రతి ఏడాది ఇలా అతి పొడవైన జెండాను ప్రదర్శిస్తుంటారు.

సింధియా : మల్కాపురంలోని కేంద్రీయ విద్యాలయ - 1లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సుధీర్‌కుమార్ మైంగీ, వైస్ ప్రిన్సిపాల్ కోల్లా బాబూజీ, ప్రధానోపాధ్యాయులు అనురాధ జాతీయ జెండా ఆవిష్కరించారు.

- 40వ వార్డు పరిధి సింధియా న్యూ కాలనీలో విశాఖ జిల్లా అగ్నికుల క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో డీఎస్పీ గోరకల లక్ష్మీనారాయణ జాతీయ పతాకం ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు మాతా వెంకటరమణ 600 మందికి చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాడ్రెవు సింహాచలం, శాంతారామ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు పోతాబత్తుల హరిబాబు, ప్రధాన కార్యదర్శి రెకాడి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి కీలు గణేష్ పాల్గొన్నారు.
- హిందూస్థాన్ షిప్‌యార్డ్ క్రీడా మైదానంలో సీఎండీ హేమంత్‌ఖత్రి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరంలో భారత నౌకాదళానికి చెందిన రెండు డైవింగ్ సపోర్ట్ వెసెల్స్, ఒక ఫ్లోటింగ్ డాక్, ఒక సబ్‌మెరైన్ అందించడానికి సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. అనంతరం సంస్థలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు అవార్డులు అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో షిప్‌యార్డ్ గుర్తింపు యూనియన్ నాయకులు, వివిధ ట్రేడ్ యూనియన్ల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.
- జీవీఎంసీ 40వ వార్డు పరిధిలో కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పీవీఎస్ హెల్పింగ్ హేండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యువకులు స్వచ్ఛందంగా కర్తదానం చేశారు.
- జీవీఎంసీ 62వ వార్డులోని త్రినాథపురం, గుడివాడ అప్పన్నకాలనీ, అల్లూరి సీతారామరాజుకాలనీ, ఎన్టీఆర్‌కాలనీలో కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు బల్ల లక్ష్మణరావు జాతీయ జెండా అవిష్కరించారు.



ఆర్‌కేపురం వద్ద జాతీయ జెండా ప్రదర్శన



ఆర్పీపేట పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న శ్రీనివాసరావు



పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న అగ్నికుల క్షత్రియ సంఘం సభ్యులు

సంక్షేమ రాజ్యంతోనే సర్వతోముఖాభివృద్ధి

విశాఖ విద్య: మహనీయుల ఆశయాలకు అనుగుణంగా సంక్షేమ రాజ్యం స్థాపనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గం పరిధి 52వ వార్డులో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మర్రిపాలెం వుడా లే అవుట్ గ్రీన్ బెల్ట్ వాకర్స్ పార్క్, శాంతినగర్ సచివాలయం, కరాస మున్సిపల్ స్కూల్‌లో జెండా ఆవిష్కరణ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులు వినియోగించుకునే అవకాశం ఉన్నప్పుడే, నిజమైన గణతంత్ర దినోత్సవమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆ దిశగానే సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. మహనీయుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. కార్యక్రమంలో హెల్తీ వాకర్స్ సభ్యులు, సచివాలయం ఉద్యోగులు, ఆర్పీలు పాల్గొన్నారు.

- బీజేపీ విశాఖ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రమేష్ ఆధ్వర్యంలో ఎన్ఏడీలోని ఆ పార్టీ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథ్‌రాజు జాతీయ జెండా ఆవిష్కరించారు. నాయకులు దిలీప్ వర్మ, పాలిమేర శ్రీనివాసరావు, బాల రాజేశ్వరరావు, చంద్రశేఖర్ నాయుడు, అశోక్, మంజుల, వెంకటేశ్వరరావు, పురుషోత్తం పటేల్, నర్సింగరావు, శివ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం : జీవీఎంసీ 60వ వార్డు గుల్లలపాలెం వుడా కాలనీ వద్ద కార్పొరేటర్ పి.వి.సురేష్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా పి.వి.ఎస్.హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం నిర్వహించారు. కార్పొరేటర్లు గుండపు నాగేశ్వరరావు, బల్ల లక్ష్మణరావు, లావణ్య, తదితరులు పాల్గొన్నారు. మల్కాపురం స్టేషన్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సీఐ సన్యాసినాయుడు జెండా ఆవిష్కరించారు. 61వ వార్డు మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో కార్పొరేటర్ కొణతాల సుధ జెండా ఎగురవేశారు. పాఠశాల హెచ్ఎం రమాదేవి, కుమార్ పాల్గొన్నారు. 58వ వార్డు శ్రీహరిపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో కార్పొరేటర్ లావణ్య జెండా ఎగురవేశారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ మహిళ కళాశాలలో ఏపీ విశ్రాంత డైరెక్టర్ ఆఫ్ పోలీస్ నండూరి సాంబశివరావు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎన్ఎస్ఎస్‌లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందించారు. 59వ వార్డు నక్కవానిపాలెం జీవీఎంసీ పాఠశాల వద్ద కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీయాదవ్, ఇండ్రస్టియల్ ఏరియా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పుర్రె సురేష్‌యాదవ్ జెండా ఎగురవేశారు.



కేంద్రీయ విద్యాలయంలో జాతీయ గీతం ఆలపిస్తున్న విద్యార్థులు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ నాగేశ్వరరావు



స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాల వద్ద కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, తదితరులు



గణతంత్ర వేడుకల్లో బీజేపీ నాయకులు



జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న షిప్‌యార్డ్ సీఎండీ హేమంత్‌ఖత్రి



మల్కాపురం స్టేషన్‌లో వేడుకల్లో సీఐ సన్యాసినాయుడు



మల్కాపురం పాఠశాల వేడుకల్లో కార్పొరేటర్ సుధ



సెయింట్ ఆన్స్ మహిళ కళాశాలలో...



శాంతినగర్ సచివాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీధర్

వాల్తేర్ డివిజన్ దూకుడు

తాటిచెట్లపాలెం: వాల్తేర్ డివిజన్ పరిధి రైల్వే ఫుట్‌బాల్ గ్రౌండ్స్‌లో జరిగిన వేడుకల్లో డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆర్పీఎఫ్, సివిల్ డిఫెన్స్ సభ్యులు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నుంచి గౌరవ వందనం స్వీకరించి మాట్లాడారు. వాల్తేర్ డివిజన్ ఉద్యోగులు, సిబ్బంది అంకితభావం, నిరంతర కృషి, సానుకూల ధోరణుల వల్ల దేశంలో ఇతర డివిజన్ల కంటే అభివృద్ధిలో దూసుకుపోతున్నట్లు చెప్పారు. ఏప్రిల్-డిసెంబరు 23 నాటికి సరకు రవాణాలో వాల్తేర్ డివిజన్ టాప్-5లో నిలిచిందన్నారు.



ఆర్పీఎఫ్, సివిల్ డిఫెన్స్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్

80 మెట్రిక్ టన్నుల సరకు రవాణా లక్ష్యం

సీతంపేట: విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం పోర్టు స్టేడియంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 80 మెట్రిక్ టన్నుల సరకు రవాణాకు చేరుకుంటున్నట్లు చెప్పారు. 2027 నాటికి 100 మెట్రిక్ టన్నుల సరకు రవాణా చేస్తామని తెలిపారు. పోర్టు అథారిటీ.. ఎన్‌హెచ్ఏఐ, రైల్వేస్‌తో కలిసి మౌలిక వసతుల అభివృద్ధికి రూ.300 కోట్లకు పైగా వెచ్చిస్తోందన్నారు. ముందుగా సీఐఎస్ఎఫ్ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. సీఐఎస్ఎఫ్ డాగ్‌షో, యుద్ధ రీతులు ఆకట్టుకున్నాయి. ఉద్యోగులకు మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు

అత్యున్నత ప్రమాణాలతో విద్యుత్ సరఫరా

సీతమ్మధార: ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సంస్థ సీఎండీ పృథ్వీతేజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. 11 జిల్లాల్లోని సుమారు 70 లక్షల వినియోగదారులకు అత్యున్నత ప్రమాణాలతో నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. 2,924 గిరిజన ఆవాసాల్లో సుమారు 18,620 ఇళ్లకు ఫిబ్రవరి నాటికి ఉచిత విద్యుత్ సదుపాయం కల్పిస్తామన్నారు. అనంతరం 94 మంది ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. డైరెక్టర్లు బి.రమేష్ ప్రసాద్, ఏవీవీ సూర్యప్రతాప్, డి.చంద్రం, సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఏవీఎల్ ప్రసన్నకుమార్, సీజీఎంలు పాల్గొన్నారు.

'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' ఆకట్టుకుంటుంది

హీరో సుహాస్

బీచ్ రోడ్డు: ప్రేమ, భావోద్వేగాలతో కూడిన అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని చిత్రం హీరో సుహాస్ తెలిపారు. శుక్రవారం చిత్రం యూనిట్ నగరంలో సందడి చేసింది. ఈ సందర్భంగా ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ చిత్రం టీజర్, ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. ఇద్దరు కవలలు పుట్టిన రోజు నాడు జరిగిన సంఘటనలతో సినిమా కథ, కథనం సాగుతుందన్నారు. హీరోయిన్ శివాని మాట్లాడుతూ ఈ చిత్రంలో వినోదం, ఎమోషన్ సన్నివేశాలు ఎంజాయ్ చేస్తూ నటించానన్నారు. ఇందులో తన పాత్ర చాలా ఆసక్తికరంగా ఉంటుందన్నారు. తనకు తొలి చిత్రం అయినప్పటికీ షూటింగ్ సమయంలో దర్శకుడు దుశ్యంత్, నిర్మాతలు బన్నీ వాసు, ధీరజ్ మంచి సహకారం అందించారన్నారు.



మాట్లాడుతున్న హీరో సుహాస్, హీరోయిన్ శివాని

నర్సింగబిల్లమ్మను దర్శించుకున్న బెహరా



నర్సింగబిల్లమ్మవారిని దర్శించుకుంటున్న బెహరా భాస్కరరావు

గోపాలపట్నం : జీవీఎంసీ 92వ వార్డు వెంకటాపురం నర్సింగబిల్లి అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకుడు ఆశీర్వచనాలు పలికి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో 92వ వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు, కంపర సత్తిబాబు, కోటేశ్వరరావు, నీలాపు శ్రీనివాసరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.